గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ ఎం.ఎస్. రామచంద్ర రావు

క్రిమినల్ అప్పీల్ నెం. 424/2015

**తీర్పు:**

వరంగల్ లోని ఎస్సీ/ఎస్టీ (పిఒఎ) కేసుల ప్రత్యేక న్యాయమూర్తికి చెందిన ఎస్.సి. నెం.93/2007లో 02.05.2009న ప్రతివాదిని సెక్షన్ 427 ఐ.పి.సి మరియు సెక్షన్ 3 (1)(ఎక్స్) ఎస్.సి/ఎస్.టి.(పి.ఓ.ఏ) చట్టం, 1989 ప్రకారం చేసిన నేరాలపై నిర్దోషిగా జారీ చేసిన తీర్పును సవాలు చేస్తూ ఈ అప్పీలు దాఖలైనది.

2. ప్రాసిక్యూషన్ కేసు ఏమిటంటే, పిడబ్ల్యు. 1 మరియు ఇతరులు తిరుమల ఫైనాన్స్ అనే సంస్థ పేరుతో ఆర్థిక వ్యాపారం (ఫైనాన్స్ బిజినెస్) చేస్తున్నారు.పి. డబ్ల్యు. 2 నుండి 4 వరకు అతని స్నేహితులు.ప్రతివాది/నిందితుడు గ్రానైట్ వ్యాపారం చేస్తున్నాడు, అతను హన్మకొండలోని సుబేదారికి చెందిన మడికొండ గ్రామానికి చెందినవాడు.ప్రాసిక్యూషన్ కేసు ఏమిటంటే, నిందితుడు పిడబ్ల్యు-1ను సంప్రదించి, తన గ్రానైట్ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి రుణం ఇవ్వమని అడిగాడు, ఆ తరువాత పిడబ్ల్యు-1 నిందితుడికి రూ.5,00,000/- లు సంవత్సరానికి 18% వడ్డీతో ప్రామిసరి నోటు, చెక్కు తీసుకొని అప్పుగా ఇచ్చాడు. పీడబ్ల్యు-1 తేదీ 04-03-2006 న నిందితుని వద్దకు వెళ్లి అప్పు తిరిగి చెల్లించమని అడుగగా, అతను బెదిరించే ధోరణిలో, ప్రస్తుతం తన వద్ద డబ్బు లేదని, కొంత కాలం తర్వాత ఇస్తానని చెప్పాడని ఆరోపించారు. పి డబ్ల్యు1 పోలీసు స్టేషన్ వద్దకు వచ్చి అదే విషయాన్ని సుబేదారు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కు , సమాచారం అందించాడు.ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రతివాది/నిందితుడు తాను డబ్బులు ఇస్తానని చెప్పి ప్రామిసరీ నోట్, చెక్కుతో పాటు పిడబ్ల్యు-1ను పిలిపించెనని ఆరోపించబడింది. తేదీ.07.03.2006 న, పిడబ్ల్యు.1, పిడబ్ల్యు. 2 నుండి 4ల తో కలసి రుణ ఫైలు అనగా చెక్, ప్రామిసరీ నోట్ మొదలైన వాటిని తీసుకొని నిందితుని వద్దకు వెళ్ళాడు. పిడబ్ల్యు-1ను చూడగానే నిందితుడు కోపంతో పి డబ్ల్యు-1 చేతుల నుండి ప్రామిసరీ నోట్ మరియు చెక్కును లాక్కుని అతన్ని తన కులం పేరుతో దూషించాడని ఆరోపించారు.

3. ఎస్సీ/ఎస్టీ (పీఓఏ) చట్టము సెక్షన్ 3 (1) (x), ఐపీసీ సెక్షన్ 427 కింద క్రైమ్ నెం. 102/2006 లో ఎల్ డబ్ల్యూ –7 పై పి.డబ్ల్యూ 1 కేసు నమోదు చేసి 07.03.2006న ఎఫ్ఐఆర్ నమోదు చేయబడింది.విచారణ అనంతరం మేజిస్ట్రేట్ ఎస్సీ/ఎస్టీ (పీఓఏ) చట్టము సెక్షన్ 3 (1) (x), ఐపీసీ చట్టం, సెక్షన్ 427 కింద కేసు నమోదు చేసి మొదటి అదనపు జిల్లా, సెషన్స్ జడ్జికి అప్పగించారు.

పైన పేర్కొన్నచట్ట నిబంధనలు కింద ఆరోపణలను లు రూపొందించి, వాటిని చదివి తెలుగులోకి వివరించినప్పటికీ ఆయన దానిని నిరాకరించారు. ప్రాసిక్యూషన్ పిడబ్ల్యు 1 నుండి 5 లను పరీక్షించి ఎగ్జిబిట్ పి1 నుండి పి7 గా అని గుర్తించింది.

4. ప్రతివాది/నిందితుడిని సీఆర్పీసీ సెక్షన్ 313 కింద పరీక్షించి ఎస్సీ/ఎస్టీ (పీఓఏ) చట్టము సెక్షన్ 3 (1) (x), ఐపీసీ చట్టం, సెక్షన్ 427 కింద నేరంలో ఇరికించే విషయంలో వివరించగా, అతడు దానికి నిరాకరించాడు.

5. తేదీ.02.05. 2009 నాటి తీర్పు ప్రకారం దిగువ కోర్టు నిందితుడిని నిర్దోషిగా ప్రకటించింది. దీనిని సవాలు చేస్తూ, ఈ అప్పీల్ దాఖలు చేయబడింది.

6. నిందితుడి ఇంట్లోనే ఈ ఘటన జరిగిందని అంగీకరించాడు. దీనిని పిడబ్ల్యు 1 నుండి 4 తెలియచేసారు. నిందితుడి ఇల్లు బహిరంగ స్థలం కాదు.

7. రూ.5, 00, 000/– రుణం పిడబ్ల్యు 1, నిందితునికి ఇచ్చినట్లు ప్రాసిక్యూషన్ నిరూపించలేదు. ఈ విషయంలో ఎట్టి ఆధారాలు దిగువ కోర్టు ముందు ఉంచలేదు. పిడబ్ల్యు–1 సివిల్ సూట్ దాఖలు చేసినట్లుగా గాని లేదా అతను నిందితుడికి ఇచ్చిన మొత్తాన్ని తిరిగి పొందడానికి నిందితుడికి నోటీసు జారీ చేయడం ప్రాసిక్యూషన్ కేసు కాదు.ప్రాసిక్యూషన్

ప్రకారం, అంతకుముందు సంఘటన 04.03.2006న జరిగింది మరియు అదే రోజు పిడబ్ల్యు. 1 ఫిర్యాదు చేశాడు కానీ ఈ ఫిర్యాదును ప్రాసిక్యూషన్ దాఖలు చేయలేదు మరియు దీనిని ఎందుకు అణచివేయడం జరిగిందో ఎటువంటి కారణం ఇవ్వలేదు. పిడబ్ల్యు. 1 నిందితులు రుణ లావాదేవీల పత్రాలను చింపేశారని ఆరోపించాడు, అందువల్ల వాటిని దాఖలు చేయలేదు, కానీ పిడబ్ల్యు. 5 తన క్రాస్ ఎగ్జామినేషన్లో నిందితుడి వద్ద నుండి లేదా పిడబ్ల్యు. 1 వద్ద నుండి ఎటువంటి పత్రాలను స్వాధీనం చేసుకోలేదని ఆరోపించారు. నిందితులు చింపేసిన పత్రాల గురించి పంచానామా నిర్వహించలేదని అంగీకరించారు.

8. ఈ సంఘటనకు ప్రత్యక్ష సాక్షి అని చెప్పిన పిడబ్ల్యు. 2, పిడబ్ల్యు. 1 కు వ్యతిరేకంగా నిందితులు ఉపయోగించిన పదాలు పిడబ్ల్యు. 1 తన సాక్ష్యం లో చెప్పినదానికి భిన్నంగా ఉన్నాయని పేర్కొన్నారు. నిందితుడి ఇంట్లో తాను ఈ సంఘటనను ప్రత్యక్షంగా చూడలేదని కూడా పిడబ్ల్యు. 3 పేర్కొన్నారు.

9. పైన పేర్కొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, దిగువ కోర్టు సరైన రీతిలో నిందితుడిని నిర్దోషిగా ప్రకటించిందని, ఈ తీర్పులో జోక్యం చేసుకోవడానికి ప్రాసిక్యూషన్ ఎటువంటి కారణం చూపలేదని ఈ కోర్టు అభిప్రాయపడింది.అందువల్ల, ఈ విషయంలో అప్పీల్ చేయడంలో నాకు ఎటువంటి యోగ్యత కనిపించడం లేదు.

10 ఆ ప్రకారంగా ఈ అప్పీలు కొట్టివేయబడినది.

11. అందువల్ల, ఈ క్రిమినల్ అప్పీల్ లోని ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగ్లో ఉన్నట్లయితే అవి కూడా ముగించబడతాయి.

ఎంఎస్.రామచంద్రరావు, న్యాయమూర్తి

తేదీః 01.04.2015